క్లుప్తంగా

రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చండూర్ గ్రామంలో ఉన్న పురాతన దేవాలయంలో వెలసిన రామలింగేశ్వర స్వామివారికి శనివారం మంజీరా నదిలో జలాభిషేకం చేశారు. అనంతరం పూజలు నిర్వహించి, ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ దినోత్సవం



రామాయంపేటలో ఫొటోగ్రఫీ దినోత్సవంలో ఫొటోగ్రాఫర్లు

రామాయంపేట(మెదక్): పట్టణంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు కెమెరా సృష్టికర్త టూయిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు హరిప్రసాద్, ఉపాధ్యక్షుడు మజీద్, కోశాధికారి యాదగిరి, సభ్యులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలో ఫొటోగ్రాఫర్ దినోత్సవం నిర్వహించిన వారిలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మండల అధ్యక్షుడు నర్సాగౌడ్, శ్రీనివాస్, కోశాధికారి నాగరాజు, మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, తదితరులున్నారు.

హవేళీఘనపూర్(మెదక్): మెదక్ మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ఊరడి బస్వరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యదర్శిగా శ్రీకాంత్, కోశాధికారిగా శివవర్ధన్‌రెడ్డిలను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ ప్రకటించారు.

చెక్కుల అందజేత

తూప్రాన్: నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో నివాస గృహాలు ధ్వంసమయ్యాయి. మండలంలోని 60 మంది బాధిత కుటుంబాలకు 1,92,000 ప్రభుత్వం మంజూరు చేసినట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఒక్కొక్క లబ్ధిదారునికి 3200 చొప్పున మంజూరు చేయగా అందులో 44 మందికి నేరుగా వారి అకౌంట్‌లో జమ చేశామని మిగతా 16 మందికి శనివారం తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మల్కాపూర్ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ యాదవ్, నరేష్, రాజు పాల్గొన్నారు.

నియామకం

నర్సాపూర్: దళితులకు జరిగే అన్యాయాలను అరికట్టేందుకు తన వంత కృషి చేస్తానని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సంజీవ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ... దళితులకు అండగా ఉంటామని ఆయన చెప్పారు. కాగా జాతీయ మాల మహానాడు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా తునికికి చెందిన తలారి శ్రీకాంత్‌ను నియమించి ఆయనకు నియామకపత్రం అందజేశారు. సంజీవ వెంట జాతీయ మాల మహానాడు యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్, మండల శాఖల అధ్యక్షులు యాదగిరి, శివ్వయ్య, అనిల్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన



మాట్లాడుతున్న జడ్జి కె.అనిత

నర్సాపూర్: అందరూ ఆయా చట్టాలపై కొంత అవగాహన కల్గి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో రైతులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. భూ చట్టాలు, పోలీస్ చట్టాలు, ఆడపిల్లలకు సమాన వాటా తదితర చట్టాలపై వివరించారు. తహసీల్దార్ కమలాద్రి, న్యాయవాదులు స్వరూపరాణి, ఆనంద్‌కుమార్, రాజు నాయక్‌చ లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

'తప్పులు ఎత్తిచూపితే కోవర్టులంటారా?'

రేగోడ్(మెదక్): పార్టీ నేతలు చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే కోవర్టులని ముద్ర వేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత నరేందర్ అన్నారు. శనివారం రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాజేందర్ పాటిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాధకిషన్‌ల, మైనార్టీ నాయకుడు ఫాజిల్, బాధిత రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామ కంఠం భూమిని కబ్జా చేసి పిల్లర్లు వేశారని, ఈ భూమిని సర్వే చేయిస్తే సర్వే రిపోర్టు ఇవ్వకుండా ఆపేశారన్నారు. ఈ భూమి రైతుదని తమ దగ్గర ఆధారాలున్నాయని తెలిపారు. తప్పులను ఎత్తి చూపితే కోవర్టులని ముద్ర వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు టికెట్ వద్దంటూ తాము ఎక్కడా చెప్పలేదన్నారు.

మహిళా సంక్షేమానికి కృషి

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 19వ వార్డులో కొత్తగా నిర్మించిన మహిళా కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలోనే మెడికల్ కాలేజీ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. మెడికల్ కాలేజ్ వస్తే పేదలకు మెరుగైన వైద్యం ఇక్కడే దొరుకుతుందన్నారు. కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ భవనం వద్ద షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, అంబేద్కర్ భవనంపైన మొదటి అంతస్తు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కమిషనర్ జానకిరామ్ సాగర్, డీఈ మహేశ్, కౌన్సిలర్లు జయరాజ్, కృష్ణారెడ్డి, వసంత్ రాజ్, నర్వ లక్ష్మీనారాయణ గౌడ్, ఆర్కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ: కమ్యూనిటీ హాల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

గురుకులాలు, కేజీబీవీలకు సొంత భవనాలు కేటాయించాలి

మెదక్ కలెక్టరేట్: రామాయంపేట, తూప్రాన్‌ల్లో డిగ్రీ కళాశాలల ఏర్పాటుతో పాటు గురుకులాలకు, కేజీబీవీలకు సొంత భవనాలు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం మెదక్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు డిగ్రీ చదివేందుకు దూర ప్రయాణం చేయలేక మధ్యలోనే చదువును ఆపేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మైనార్టీ సాయంలో భాగంగా మంజూరైన రూ.లక్ష చెక్కును చేగుంటకు చెందిన సలీంకు మెదక్‌లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అందించినట్లు ఎంపీపీ శ్రీనివాస్ తెలిపారు. ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అధికారులు పనితీరు మార్చుకోవాలి

- పెద్దశంకరంపేట సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్

పెద్దశంకరంపేట(మెదక్): అధికారులు తమ పనితీరు మార్చుకోవాలని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు శాఖల అధికారులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని వారిపై మండిపడ్డారు. ఐసీడీఎస్ అధికారులు ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని, విద్యుత్ శాఖ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. గ్రామాల్లో ఎస్‌డీఎఫ్, సీడీఎఫ్ నిధులతో చేపడుతున్న పనులను వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రతీ సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, తహసీల్దార్ గ్రేస్‌బాయి, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, ఎంపీటీసీలు దత్తు, దామోదర్, వీణసుభాశ్‌గౌడ్, స్వప్నరాజేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయండి

- పీసీసీ సభ్యులు సుప్రభాతరావు, బాలకృష్ణ

రామాయంపేట(మెదక్): మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పీసీసీ సభ్యులు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ పిలుపునిచ్చారు. నిజాంపేట మండలానికి చెందిన కొందరు యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శనివారం రామాయంపేటలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఈ వంద రోజులు మనం జాగ్రత్తగా పని చేయాల్సి ఉంటుందని, జాగ్రత్తగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, రామాయంపేట పట్టణ మాజీ అధ్యక్షుడు దాకిస్వామి, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకటేష్, నార్లాపూర్‌కు చెందిన సాయికుమార్‌రెడ్డి, భూపాల్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన యువకులతో సుప్రభాతరావు, బాలకృష్ణ

హరితహారం మొక్కలు ధ్వంసం

నర్సాపూర్: హరితహారం మొక్కలు కోతులకు ఆహారంగా మారాయి. సీఎం కేసీఆర్ ఈనెల 23న మెదక్ పర్యటనకు రానున్నారు. కాగా సీఎం నర్సాపూర్ మీదుగా వెళ్తారనే సమాచారం మేరకు రోడ్డుకు ఇరు పక్కల అందంగా కన్పించాలని జిల్లా అధికారులు హరితహార మొక్కలు నాటించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని ఫుట్‌పాత్‌పై, జాతీయ రహదారికి ఇరువైపుల మొక్కలు నాటారు. కాగా పట్టణంలో ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసిన కుండీల్లో మున్సిపల్ సిబ్బంది మొక్కలు నాటి వెళ్లగానే, కోతులు వచ్చి పలు మొక్కలను చీల్చి విరగ్గొట్టాయి. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ దృష్టికి తీసుకుపోగా.. పెద్ద పెద్ద మొక్కలు నాటినందున వాటికి ట్రీ గార్డులు ఏర్పాటు చేయరాదని, దీంతో మొక్కలను కోతులు విరిచేస్తున్న ఏమి చేయలేకపోతున్నామని ఆయన విచారం వ్యక్తం చేశారు. విరిగిన మొక్కల స్థానంలో వేరే మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.



పట్టణంలో ఫుట్‌పాత్‌పై నాటిన మొక్కను విరిచేస్తున్న కోతులు

చెట్లు నరికివేస్తే కఠిన చర్యలు



గిరిజనులకు కౌన్సెలింగ్ ఇస్తున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు

రామాయంపేట(మెదక్): అటవీప్రాంతంలో చెట్లు నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ డిప్యూటీ రేంజ్ అధికారిణి గీత, ఎస్ఐ రంజిత్ అన్నారు. మండలంలోని కాట్రియాల తండాను ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలోకి ఆక్రమంగా ప్రవేశించి చెట్లను నరికివేసిన తండా గిరిజనులకు శనివారం వారు తండాలోని సేవాలాల్ ఆలయం గిరిజనులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మళ్లీ అటవీ ప్రాంతంలోకి వెళ్లి చెట్లు నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాల్య వివాహం కేసులో నలుగురికి రిమాండ్

చిన్నశంకరంపేట(మెదక్): మైనర్ బాలికను బలవంతంగా వివాహం చేసుకున్న యువకుడితో పాటు సహకరించిన యువకుడి తల్లితండ్రులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ యాదగిరిరెడ్డి తెలిపారు. మండలంలోని జంగరాయి తండాకు చెందిన మలోత్ మోహన్ మైనర్ బాలికను ఈ నెల 14న వివాహం చేసుకోగా, సహకరించిన యువకుడి తల్లి తండ్రులు బిక్యా, శాంతి, బుజ్జిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ నారాయణ కేసు నమోదు చేశారు.

నాసిరకం గుడ్లు..

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పాడైన గుడ్లు పంపిణీ చేస్తున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నారులకు ఇచ్చిన గుడ్లు పగులగొట్టి చూడగా లోపల నల్లగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తింటే చిన్న పిల్లల పరిస్థితి ఏమిటని వారు అంగన్‌వాడీ టీచర్లను ప్రశ్నించగా.. ప్రభుత్వం సరఫరా చేసినవి ఇస్తున్నామని టీచర్ సమాధానం చెప్పడం గమనార్హం.

పిల్లల్ని ఇంట్లో చదివించాలి

కొల్చారం(నర్సాపూర్): పిల్లల్ని ఇంటి వద్ద తప్పనిసరిగా చదివించాలని హెచ్ఎం వెంకట్‌రాజు అన్నారు. మండల పరిధిలోని ఎనగండ్ల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో శనివారం పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ఇంటి వద్ద పిల్లలను తప్పనిసరిగా చదివించాలన్నారు.

పారిశుద్ధ్య పనులు

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలో ఓ పైపు రోజంతా ముసురు వర్షం కురుస్తుండగా పంచాయతీ కార్మికులు ఉపాధిహామీ కూలీలు వర్షంలో తడుస్తు పారిశుద్ధ్యం పనులు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది వర్షంలో గొడుగులు పట్టుకొని పనులు చేయించారు.

సంపద వనాల పరిరక్షణకు చర్యలు

శివ్వంపేట(నర్సాపూర్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్రంలో నిర్దేశించిన ప్రదేశాల్లో సంపద వనాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర తనిఖీ బృందం సభ్యులు షేక్‌రబ్బానీ, కిరణ్మయి అన్నారు. శనివారం మండలంలోని ఎదుల్లాపూర్ పంచాయతీ పరిధిలోని తుర్కవని కుంటలో ఏర్పాటు చేస్తున్న సంపద వనాలను రాష్ట్ర తనిఖీ బృందం సభ్యులు పరిశీలించారు. రాష్ట్రం బృందం సభ్యులకు ఎంపీపీ హరికృష్ణ సంపద వనాల గురించి వివరించారు. అనంతరం బృందం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శశిరేఖ, ఏపీఓ అనిల్‌కుమార్, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



రాష్ట్ర తనిఖీ బృందం సభ్యులను సన్మానిస్తున్న ఎంపీపీ హరికృష్ణ

పనుల పరిశీలన

కొడిపల్లి(నర్సాపూర్): హైవేకు ఇరువైపుల నిర్వహిస్తున్న హరితహారం మొక్కల పెంపకం పనులను శనివారం డీఎఫ్ఓ రవిప్రసాద్, జెడ్పీసీఈఓ శైలేష్ పరిశీలించారు. శనివారం ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ అధికారులు కొడిపల్లి నుంచి తునికి హరిచంద్‌తండా వరకు గల 765డీ జాతీయ రహదారికి ఇరువైపులు హరితహారం మొక్కలు నాటారు. అలాగే పారిశుధ్యం పనులు, ప్లాస్టిక్ ఏరివేత పనులు చేపట్టారు. కాగా ధర్మాసాగర్‌గేట్ సమీపంలో జరుగుతున్న పనులతోపాటు తునికి వరకు డీఎఫ్ఓ, జెడ్పీసీఈఓ పనులను పరిశీలించారు. నర్సాపూర్ నుంచి మెదక్ వస్తుంటంతో జాతీయ రహదారికి ఇరువైపులు మొక్కలు నాటే పనులు ముమ్మరం చేశామన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ చర్యలు పక్కగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్ల, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశం, ప్రవీణ్‌రెడ్డి, ఉపాధిహామీ అధికారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటే పనులకు పరిశీలిస్తున్న డీఎఫ్ఓ, జెడ్పీసీఈఓ

ఫొటోగ్రఫీ పోటీలో గిరిజన విద్యార్థులకు ప్రశంస



అవార్డుకు ఎంపికైన గిరిజన విద్యార్థుల ఫొటో

వెల్దుర్తి(తూప్రాన్): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఫొటో పోటీల్లో మాసాయిపేట మండలం రామంతాపూర్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఫొటో ఎంపికై ందని హెచ్ఎం నవీన్‌కుమార్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతిబింబించే జూబిలెంట్ మూడ్‌ల థీమ్‌పై నేషనల్ ఫొటో కాంటెస్ట్ కోసం పాఠశాల నుంచి జీఎంఆర్ ఫౌండేషన్ సహకారంతో ఐదు ఫొటోలు పంపారు. జాతీయ జెండాను గౌరవిస్తున్న గిరిజన విద్యార్థుల ఫొటో ప్రశంస అవార్డుకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకులు అవార్డు అందజేశారన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

- గడా అధికారి ముత్యంరెడ్డి

తూప్రాన్: మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను గడా అధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కాలనీలో శనివారం పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత గుత్తేదార్లకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. పనులను త్వరగా నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ఏఈ సాయిరాం రెడ్డి, కౌన్సిలర్ సత్యలింగం సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న గడా అధికారి ముత్యంరెడ్డి

ఈనెల 22న జిల్లాస్థాయి యోగా పోటీలు

చేగుంట(తూప్రాన్): ఈనెల 19న చేగుంటలో జిల్లాస్థాయి యోగా పోటీలను నిర్వహించనున్నట్లు యోగా కోచ్ కరణం గణేశ్ రవికుమార్ పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 22న మంగళవారం చేగుంట శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో నాలుగవ జిల్లాస్థాయి యోగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్, మాస్టర్ నాలుగు విభాగాల్లో నిర్వహించే ఈపోటీలకు ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 9 గంటల వరకు చేగుంటకు చేరుకోవాలని తెలిపారు.

సీఎం సభను జయప్రదం చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఈ నెల 23న మెదక్ పట్టణంలో జరగబోయే సీఎం సభను జయప్రదం చేయాలని మండలంలోని బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. ఆయన మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులతో శనివారం సమావేశమై మాట్లాడారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

తూప్రాన్: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని యావాపూర్ గ్రామానికి చెందిన సుమారు 80 మంది కాంగ్రెస్ నాయకులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, యవాపూర్ ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పంచాయతీ పాలక వర్గం సభ్యులుతో పాటు 80 మంది యువకులు ఉన్నారు.

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండలంలోని దనూర గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో శనివారం ఎమ్మెల్యే స్వగృహం పోతులబోగుడలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో పెంట సంగయ్య, పెద్దల మల్లేశం, మసూరి యాదయ్య, పెద్దల దుర్గయ్య, బిరయ్య, దుర్గయ్య, బీదయ్య, బాగయ్య, సంగయ్య, దేవయ్య, పెద్ద మొగులయ్య, చిన్న మొగులయ్య, పుండరీకం ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతరవి, సలీం, గోవించారి, దుర్గయ్య, నర్సింలు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచ్చన్నపల్లి యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

మండలంలోని అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు అందోల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో అనిల్, రవి, నవీన్, నాగరాజు, రమేశ్, లక్ష్మణ్, బాల్‌రాజ్, శ్రీకాంత్, భూపాల్, నితిన్, దేవయ్య, ఏసు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాశ్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజయ్య, నాయకులు అశోక్, మల్లేశ్, చంద్రశేఖర్ రెడ్డి, సర్దార్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



టేక్మాల్(మెదక్): ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దనూర కార్యకర్తలు



తూప్రాన్: ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ గురుకుల కళాశాలలో మిగులు సీట్ల కోసం

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో మిగులు సీట్ల కోసం అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయలక్ష్మి శనివారం ప్రకటన తెలిపారు. మిగులు సీట్ల వివరాలు ఎస్సీ, ఓసీ, మైనార్టీ కేటగిరీల్లో ఒక్కో సీటు చొప్పున భర్తీ చేయనట్టు తెలిపారు. మిగతా సమాచారం కోసం ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

◆ కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడిగా రమేశ్

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షుడిగా శాలిపేట గ్రామానికి చెందిన కుమ్మరి రమేశ్‌ను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియామకం చేసిన డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ శిథిలావస్థలో అంగన్‌వాడీ భవనం

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ పంచాయతీ కన్నారంలో అంగన్‌వాడీ భవనం శిథిలావస్థలో ఉంది. గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం పాత భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. కాగా వర్షం కురిసిన ప్రతీసారి వర్షం నీరు గదిలోకి వస్తున్నాయని, కూర్చోవడానికి స్థలం ఉండటంలేదని టీచర్ ఏసుమణి, సూపర్‌వైజర్ శశికళ చెప్పారు. దీంతో శనివారం అంగన్‌వాడీ భవనాన్ని సర్పంచ్ దివ్య పరిశీలించారు.

◆ డిజిటల్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని మండల సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకుడు సందీప్‌గుప్తా తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు నుంచి ఉచితవైద్యం పొందేందుకు ప్రభుత్వం రూ.5 లక్షలకు పెంచిందని అందుకు కార్డుదారులు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఆధార్, రేషన్‌కార్డులను ఈకేవైసీ చేసుకుంటే డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులు వస్తాయని చెప్పారు.

◆ జాగ్రత్తలు పాటించండి

మనోహరాబాద్(తూప్రాన్): వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు, వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ పురం నవనీతరవి అన్నారు. శనివారం మనోహరాబాద్ పీహెచ్‌సీలో ఎంపీపీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, వైద్యులు జ్యోత్స్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ సన్మానం

రామాయంపేట(మెదక్): నార్సింగి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అహ్మద్ మోహినుద్దీన్‌ను శనివారం నార్సింగి మండలం సంకాపూర్ పంచాయతీ పాలవర్గం సభ్యులు సన్మానించారు. ఉపసర్పంచ్ అనిల్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు దుర్గారెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, పార్టీ నాయకులున్నారు.

◆ ఇంటింటికీ సర్వే

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామాలలో కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టినట్లు పారామెడికల్ అధికారి శంకర్ రాథోడ్ అన్నారు. కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు.

◆ అంజన్న సన్నిధిలో శ్రావణ శోభ

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు సత్యనారాయణ స్వామి మండపంలో సామూహిక వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సార శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు ఉన్నారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.

◆ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రికి వినతి

అల్లాదుర్గం(మెదక్): అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాల జర్నలిస్టులు శనివారం మంత్రి హరీశ్‌రావును కలిశారు. జోగిపేటలో అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

◆ పరీక్షా ప్యాడ్లు పంపిణీ

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకట్రావుపేటలో శనివారం ఫొటోగ్రాఫర్స్ యూనియన్ తరపున విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఫొటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు నయీం, హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఆదిత్య, నజీర్, అలీం, భూపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.